REGD: NO. H 18 | విడి ప్రతి 0-20 పై. | 30-7-65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 30

## హైదరాబాదు లేఖ

★ గవర్నరు శ్రీ థానుపిళ్లై ప్రసంగం

★ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి పూర్తి సంతృప్తిని కల్గిస్తున్న రాష్ట్ర వ్యవహారాలు

★ రాష్ట్రం సర్వసుందరంగా నిర్మాణమవుతున్నదా? పాలుతేనె ప్రవహిస్తున్నవా?

★ ఫిలింఅవార్డులు: స్టుడియోలకు సాయం

[మా హైదరాబాదు విలేఖరి]

రాష్ట్ర శాసనసభల వర్షాకాల సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్లైగారు చేసిన ప్రసంగాన్ని బట్టి చూస్తే, రాష్ట్ర వ్యవహారాలన్నీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి పూర్తిగా తృప్తికరంగా వున్నట్టుగా కనిపిస్తుంది.

అన్నింటికంటేమించి పారిశ్రామిక రంగంలో ఈ సంతృప్తి అధికంగా కనిపిస్తున్నది. ఎంతో పట్టుదల దృఢ నిశ్చయంతో ప్రభుత్వం చేసిన కృషిఫలితంగా రాష్ట్రం పారిశ్రామికాభ్యున్నతి పథంలో ముందంజ వేస్తున్నదని గవర్నరుగారు శాసనసభ్యులకు చెప్పారు. ఆంగ్లో-అమెరికన్ కన్‌సార్టియంవారు విశాఖపట్టణంలో భారీ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని సిఫార్సు చేసినందుకు తమ సంతసాన్ని వ్యక్తంచేస్తూ, దీన్ని ఆమోదించడంలో కేంద్రానికెలాంటి సంకోచమూ వుండదని ఆశిస్తున్నామన్నారు. ఇలాంటి ఆనందాన్నే కొత్త రైల్వేమండలం ఏర్పాటు విషయంలో, ఒంగోలు-సికిందరాబాదు, కొత్తగూడెం-కొవ్వూరు కొత్తరైల్వే లైనుల సర్వే విషయంలోను ఆయన తెలియజేశారు. నాల్గవ ప్రణాళికలో పరిశ్రమలకు, వాటికితోడ్పడే విద్యుదుత్పాదనకూ ప్రహెచ్చు మొత్తాలను కేటాయిస్తామన్నారు.

ఇలాంటి ఆశాభావమే, ఆహారధాన్యాల ఉత్పత్తి విషయంలోకూడా గవర్నరుగారు ప్రకటించారు. ప్రజలకు సంతృప్తికరంగా బియ్యం పంపిణీ అవుతున్నాయి. ప్రణాళికారంభంలో 63.19 లక్షల టన్నులు మాత్రమేవున్న రాష్ట్ర ఆహారోత్పత్తి ప్రణాళికాంతానికి, అంటే ఈ సంవత్సరాంతకాలానికి 85 లక్షల టన్నులకు హెచ్చుతుంది. రెండవపంటకు నాల్గు ఒకనెల ముందుగా ప్రారంభించడంవల్లను, జపాన్ సాగు పద్ధతినవలంబించడం వల్లనూ, క్రొత్తరకం విత్తనాలు వ్యాపకం చేయడం వల్లనూ ఎకరాకు మూడునాలుగు బస్తాల వరి అదనంగాపండి త్వరలో రాష్ట్రమంతటా వ్యవసాయంలో విప్లవకరమైన మార్పులు సంభవిస్తాయని గవర్నరుగారు పేర్కొన్నారు. అన్నిరంగాల్లోను రాష్ట్ర అభ్యుదయంకోసం అవిరళ కృషిచేస్తున్న

—తరువాత 6-వ పేజీలో



గవర్నరు శ్రీ థానుపిళ్లై



మహిళల వేషధారణలో పశ్చిమ జర్మనీ కొత్తపుంతలు త్రొక్కుతున్నది. ఉష్ట్రపక్షి ఈకలతో తయారుచేయబడిన కోటును తొడుక్కున్న ఒకసుందరాంగి.

# నెల్లూరు నియోజకవర్గాలు

## ఒక అసెంబ్లీసీటు తగ్గింపు: గిరిజనస్థానం రద్దు

## హరిజన స్థానాలు మూడూ జిల్లా దక్షిణప్రాంతంలోనే ఏర్పాటు!

నియోజకవర్గ నిర్ణాయకసంఘం తన తుది నిర్ణయాలను 5 తేది గజిట్‌లో ప్రకటించింది. వీటిని లాంఛనంగా పార్లమెంటు ఆమోదించవలసివున్నది. నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు పునర్విభజింపబడిన పార్లమెంటు, శాసనసభ నియోజక వర్గ వివరాలు దిగువ యిస్తున్నాము—

### పార్లమెంటు

కావలి (జనరల్):— ఇందులో దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరు, కొండపి, కావలి శాసనసభ నియోజకవర్గాలు వుంటాయి.

నెల్లూరు (హరిజన):— అల్లూరు, కోవూరు, ఆత్మకూరు, రాపూరు, నెల్లూరు, సర్వేపల్లి, గూడూరు శాసనసభ నియోజక వర్గాలుంటాయి.

పార్లమెంటు నియోజక వర్గాల సంఖ్యలో పేర్లలో, మార్పులేదు కాని పూర్వం మార్కాపురం పార్లమెంటు నియోజకవర్గంలో చేరివుండిన కనిగిరి, పొదిలి, దర్శి యిప్పుడు కావలి పార్లమెంటు నియోజకవర్గం క్రిందకు వచ్చాయి. ఇదివరకు నెల్లూరు నియోజకవర్గంలోవుండిన సూళ్ళూరుపేట, వెంకటగిరి యిప్పుడు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం క్రిందకు బదలీఅయినవి.

### అసెంబ్లీ

1. దర్శి: దర్శి తాలూకా

2. పొదిలి: పొదిలి తాలూకా, కనిగిరి తాలూకాలోని తిమ్మారెడ్డిపల్లె ఫిర్కా.

3. కనిగిరి: తిమ్మారెడ్డిపల్లె, పెద అలవలపాడు ఫిర్కాలు మినహా కనిగిరి తాలూకా.

4. ఉదయగిరి: ఉదయగిరి తాలూకా.

5. కందుకూరు: సింగరాయకొండ, కందుకూరు, ఉలవపాడు ఫిర్కాలు; గుడ్లూరు ఫిర్కాలోని బద్దెపూడి, కొత్తపేట, గుడ్లూరు, పోట్లూరు, స్వర్ణాజిపురం గ్రామాలు.

తుది నిర్ణయాలు: అధికార ప్రకటన

6. కొండపి: సింగరాయకొండ, కందుకూరు, ఉలవపాడు ఫిర్కాలు; గుడ్లూరు ఫిర్కాలోని పైఐదుగ్రామాలుతప్ప తక్కిన కందుకూరుతాలూకా, కనిగిరితాలూకాలోని పెదఅలవలపాడు ఫిర్కా.

7. కావలి: బోగోలుఫిర్కాతప్ప మిగిలిన కావలి తాలూకా.

8. అల్లూరు: కోవూరు తాలూకాలోని అల్లూరు, బుచ్చిరెడ్డిపాళెం ఫిర్కాలు; కావలి తాలూకాలోని బోగోలు ఫిర్కా,

9. కోవూరు: కోవూరు, కొడవలూరు ఫిర్కాలు; నెల్లూరుతాలూకాలోని ఇందుకూరుపేట ఫిర్కా.

10. ఆత్మకూరు: కలువాయి, విడవలూరు ఫిర్కాలుతప్ప ఆత్మకూరుతాలూకా; కోవూరు తాలూకాలోని దువ్వూరు ఫిర్కా.

—తరువాత 6 వ పేజీలో

నెల్లూరులో ఇంటిజాగా

అమ్మబడును

★ ★ ★ ★

నెల్లూరు వేదంవారి అగ్రహారములో "విజయమహల్" యెదురుగా వుండు షుమారు 73 అంకణముల ఖాళీజాగా అమ్మబడును.

కలయువారు మాతో సంప్రతించండి.

బి. కృష్ణారావు,

C/o జమీన్ రైతు—నెల్లూరు

అందమునకు - ఆనందమునకు

నాణ్యమునకు - మన్నికకు

మీకు కావలసినవి - మనసుకు నచ్చినవి

అన్నిరకాల వస్త్రములు ఉన్నవి

* * * *

పెండ్లికార్యములకు ప్రత్యేకముగ తెచ్చాము

దయచేసి విచ్చేయండి

* * * *

ఫ్యాన్సీ సిల్కుహౌస్

(కృష్ణా & కో ఎలక్ట్రికల్ ఎదురుగా)

ట్రంకురోడ్డు—నెల్లూరు

